
## చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 26:** నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రాల్లోని చీమలగడ్డ కాలనికి చెందిన చెరువుపల్లి మణికంఠ స్వామి,భవానిలా కుమారుడి మొదటి పుట్టినరోజు కార్యక్రమం సందర్భంగా చిన్నారి ఆశీర్వదించినదైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆహ్వాన పత్రిక అందజేత





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 25:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్గా ఎన్నికైన మేయర్గా ఎన్నికైన అభ్యర్థులకు మార్చ్ 15వ తేదీన అసెంబ్లీ ప్రాంగణం నందు కలిగిన రవీంద్రభారతిలో సన్మాన కార్యక్రమం ఉన్నందున అట్టి ఆహ్వాన పత్రికను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర రావు కి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ అందజేసినారు ఈ కార్యక్రమంలో ఎర్రమల లింగస్వామి గౌడ్ పంజాల శ్రవణ్ గౌడ్ పంజాల లోకేష్ గౌడ్ ఎరుకల పరశు రాముల గౌడ్ పంజాల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు


## బోడ హరిసింగ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్



**తొలి అక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరుపల్లి గ్రామం ధర్మ తండా నివాసి బోడా హరి సింగ్ అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బంజరుపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్, ఉపసర్పంచ్ ఎర్ర సుజాత రాజు, వాగ్యనాయక్ తండా సర్పంచ్ బాజు మిట్టు,మౌనిక రాజ్ కుమార్,భాస్కర్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొని వారి కుటుంబ సభ్యుల కుపరామర్శించిప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

## సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

### - గొల్లపల్లి సర్పంచ్ కుమార్ యాదవ్.



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గొల్లపెల్లి గ్రామానికి చెందిన మైలా వెంకన్న- రజిత కూతురు అర్చన వివాహం లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మరియు ఈ కార్యక్రమం లో నెక్కొండ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ ,సూరం రాజి రెడ్డి,ధోనికేనా సారంగపాని గొల్ల పెల్లి గ్రామ సర్పంచ్ కుమార్ యాదవ్ ,మాదాసు రవి,కారింగుల సురేష్ గౌడ్, దేవనబోయిన వీరభద్రం,గోల్లపెల్లి మాజీ సర్పంచ్ వెంకన్న ,గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల సదానందం,బక్కి కుమార్, ధోనికనా రవి,సిరిపోతుల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రావిటీ ఫార్మా తొలి వార్షికోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న ఎయిర్ ఎల్.ఈ.డి షో



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 26:** వరంగల్ జిల్లాలో ప్రజలకు విశ్వసనీయమైన ఔషధ సేవలు అందిస్తున్న గ్రావిటీ ఫార్మా తమ సేవల విజయ వంతముగా తొలి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి సంవత్సర వార్షికోత్సవాన్ని వరంగల్ నగరంలో ఘనంగా నిర్వహించింది.ఈ ప్రత్యేక సందర్భాన్నిపురస్కరించుకొని గ్రావిటీ ఫార్మా సంస్థ వినూత్నమైన ఎయిర్ ఎల్. ఈ.డి,స్పెషల్ ఆకర్షణీయ షోనిర్వహించింది.ఈ సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ ఎం పవన్ కుమార్,(ఎం.డి,జనరల్ మెడిసిన్ కన్సల్టెంట్ ఫిజీషియన్),అధికారికంగా ప్రారంభించారు.డాక్టర్ ఎం. పవన్ కుమార్ గారు తన ప్రసంగంలో ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యత, నాణ్యమైన ఔషధాల వినియోగం, మరియు ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు గురించి వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న నమ్మకమైన ఫార్మసీ సేవలు సమాజ ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో ఆయన ప్రస్తావించారు.ఆకాశంలో వెలుగుల కళాత్మక ప్రదర్శనతో నిర్వహించిన ఈ ఎయిర్ ఎల్ ఈ డి షో వరంగల్ నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రదర్శన గ్రావిటీ ఫార్మా యొక్క నూతన ఆలోచన, విశ్వసనీయత మరియు సమాజ ఆరోగ్యంపై ఉన్న నిబద్ధతను ప్రతిబింబించింది.గత ఒక సంవత్సరంలో గ్రావిటీ ఫార్మా వరంగల్ ప్రజల విశ్వాసాన్ని సంపాదించింది. ముఖ్యంగా:నాణ్యమైన మరియు అసలు ఔషధాల లభ్యతవినయపూర్వక సేవలునిపుణుల మార్గదర్శకంసరసమైన ధరలుసమాజ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిఈ సందర్భంగా గ్రావిటీ ఫార్మా యాజమాన్యం వరంగల్ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలను అందిస్తూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ముందంజలో ఉండాలని సంకల్పం వ్యక్తం చేశారు.గ్రావిటీ ఫార్మా మరిన్ని సంవత్సరాలు సమాజానికి నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తూ విశ్వసనీయ సంస్థగా కొనసాగాలని ఆశాభావం వ్యక్తమైంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య

### నెక్కొండ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్.





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 26:** వరంగల్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ టౌన్ గౌడ సంఘం ఫంక్షన్ హాల్ లో జరిగిన అలంకానిపేట 3 వ, వార్డు మేంబర్ తాత హైమా సుధాకర్ ప్రధమ పుత్రుడు రాకేష్ జోష్ణ ల పెండ్లి వివాహమునకు హాజరై నూతన వధూవరును ఆశీర్వదించిన నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, నెక్కొండ మండల పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ స్టేట్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మండల నాయకులు కారంగుల సురేష్, మాదాసు యాకయ్య, మాజీ సర్పంచ్ మాదాసు రవి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ మాదాసు వెంకన్న, వార్డు మెంబర్లు సొల్లేటి రవికుమార్, బంగారు రాజు, కోరుకొండ అలివేల, శ్రీనివాస్, మంగిశెట్టి రాజారాం, మాదాసు వెంకటేశ్వర్లు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మాదాసు సదానందం మాసం కుమారస్వామి, కోల సారంగం సూరం గణపతి తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్



**తొలి అక్షరం/హనుమకొండ:ఫిబ్రవరి 26 :** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ ను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించేం దుకు కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి అదనపు కలెక్టర్, అధికారులు ఘనంగా స్వాగతం పలికి పూల మొక్కలు పుష్పగుచ్చాలను అందించారు. జిల్లా కలెక్టర్‌గా కలెక్టర్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. హనుమ కొండ జిల్లా కలెక్టర్‌గా పని చేసిన స్నేహ శబరిష్ బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు కలెక్టర్‌గా వెళ్ళగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఉన్న చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- నాగర్ కర్నూలు కుమ్మెర జాతరలో పసిపాప హత్య ...మానవత్వానికే మచ్చ
- షాద్‌నగర్ చౌరస్తాలో న్యాయం చేయాలని నిరసన
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ డిమాండ్






**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 26:** నాగర్ కర్నూలు జిల్లాలో కుమ్మెర జాతర సందర్భంగా చోటుచేసుకున్న చిన్నారి హత్య ఘటన రాష్ట్రాన్ని కలచివేస్తోందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కుల దురహంకారానికి బలైన రెండు నెలల పసిపాప బేబీ మౌనిక మృతికి నిరసనగా, దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున షాద్నగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తూ చిన్నారి పాప మృతి పట్ల కొవ్వొత్తుల ప్రదర్శన, కుల వివక్షకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.బాధిత కుటుంబానికి తక్షణమే రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెరలో గుడిలో దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలంటూ కోరిన అమాయక కుటుంబంపై దాడి చేసి, రెండు నెలల పసిపాపను హతమార్చడం అమానుషమని ఖండించారు.ఈ ఘటన మానవత్వానికే మచ్చ తెచ్చిందని, తెలంగాణ సమాజం తలదించుకునే పరిస్థితి తీసుకొచ్చిందన్నారు.పసిబిడ్డపై ఇంత క్రూరత్వం ప్రదర్శించడం దారుణమని, హంతకులకు అండగా నిలిచిన వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కుల వివక్షను నిర్మూలించేందుకు మహనీయులు ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ, ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి దాడులు జరగడం బాధాకరమన్నారు. వివక్షను అరికట్టాల్సిన ప్రభుత్వాలే పరోక్షంగా కులవివక్షను పెంచి పోషిస్తున్నాయనే ఆరోపణలు చేశారు.బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం, నివాస సౌకర్యం కల్పించడంతో పాటు గ్రామంలో అవగాహన సదస్సులు, శాంతి సమావేశాలు నిర్వహించి కులవివక్ష నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.సమాజంలో సమానత్వం, మానవత్వం నిలబెట్టేందుకు అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆకాష్ నాయక్ పిలుపునిచ్చారు.కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి దోషులకు కఠిన శిక్షలు విధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిల్ నాయక్,రాజేష్, అశోక్,కార్తీక్, నరేష్ తదితర విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో అత్యాధునిక సంతాన సాఫల్య కేంద్రం అందుబాటులోకి రావడం అభినందనీయం

### తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కేశంపేట్

### శ్రీ శారద ఫెర్టిలిటీ అండ్ ఐవిఫ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 26:** షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శారద ఫెర్టిలిటీ అండ్ ఐవిఫ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి విశాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, షాద్‌నగర్ లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఫెర్టిలిటీ అండ్ ఐవిఫ్ సెంటర్ ఏర్పాటు కావడం సంతాన సాఫల్యం కోసం పెద్ద పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. ఇటువంటి వైద్య సంస్థలు మరింతగా అభివృద్ధి చెందాలని ఆశిస్తూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

# భూ కబ్జాలపై ఉక్కు పాదం మోపాలి

- ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి: ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమా నాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 26:** భూ కబ్జాలపై ఉక్కు పాదం మోపాలని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక తాహాశీల్దార్ కార్యాలయం ఎదుటకలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ బదిలీ పట్ల ఎల్ హెచ్ పీఎస్ నేతల టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలపై జిల్లా కలెక్టర్ వందల సార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలను పట్టించుకొని జిల్లా కలెక్టర్ పట్ల మానుకోట ప్రజలు అసంతృప్తి తో ఉన్నారని అన్నారు. ఎప్పుడెప్పుడా ఈ కలెక్టర్ వెళ్ళిపోవాలని జిల్లా ప్రజలు ఎదురు చూశారని అన్నారు. ఈ నూతన కలక్టర్ స్నేహ , ఎస్పీ శబరీష్ ఒకే జిల్లాలో ఉండటం చాలా సంతోషం, పాలనలో అవినీతి లేని రహిత సమాజం కోసం కృషి చేస్తారు అని మాకు నమ్మకం ఉంది తెలిపారు.నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ జిల్లాలో భూకబ్జాదారుల పై ఉక్కుపాదం మోపి, ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

